మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 సంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 166 | 14 గురువారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు
ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్
ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



2

# అత్యధిక మార్కులు సాధించిన బిసి విద్యార్థులకు పురస్కారం

## నేడు మంత్రి పొన్నం చేతుల మీదుగా అందచేత



**హైదరాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**
రాష్ట్రంలోని బీసీ గురుకుల, బీసీ హాస్టల్‌లో ఉంటూ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకుఈనెల 14న ప్రతిభా పురస్కారాలు అందిస్తుందని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంజారా హిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందిస్తున్నామని వివరించారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభావంతులైన 508 మంది విద్యార్థులను సన్మానిస్తామన్నారు. పదో తరగతి ఫలితాలలో మహాత్మా జ్యోతిభా పూలే నుంచి 147 మంది విద్యార్థులు (576 కటాఫ్), బీసీ హాస్టల్ విద్యార్థులు 67 మంది (550 కటాఫ్) కి మొత్తం 214 మంది విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 137 మంది విద్యార్థులు (988 కటాఫ్/1000), 28 మంది బీసీ హాస్టల్ విద్యార్థులు మొత్తం 165 మంది విద్యార్థులను సత్కరిస్తామని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (467/437/493 కటాఫ్) సాధించిన 107 మంది విద్యార్థులు, 22 మంది బీసీ హాస్టల్ విద్యార్థులు మొత్తం 129 మంది విద్యార్థులను సన్మానిస్తామని ఆయన తెలిపారు.

# 9 ఏళ్ల తరవాత మళ్లీ చైనా పర్యటన

## బీజింగ్ చేరుకున్న ట్రంప్



**బీజింగ్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**
మూడు రోజుల పర్యటన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌కు చేరుకున్నారు. చివరిసారి 2017లో ట్రంప్ చైనా వెళ్లారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ చైనా పర్యటనకు వెళ్లారు. ఇరాన్ యుద్ధం, చైనాతో ట్రేడ్ వార్, తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం నేపథ్యంలో ఈ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయా విషయాలపై చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌తో ట్రంప్ చర్చించనున్నట్టు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా చైనా చేరుకున్నారు. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌తో పాటు చైనా వెళ్లారు. తాను కూడా బీజింగ్ చేరుకున్నట్టు మస్క్ ట్వీట్ చేశారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్ కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా చైనాకు వెళ్లినట్టు సమాచారం . చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి . ఇదే సమయంలో ఇరాన్ యుద్ధం కూడా ఈ సమావేశానికి ప్రధాన అజెండాగా మారింది. చైనా ప్రభావంతో ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం.

# ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్

- హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్
- సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి



2 లో

# భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయ్ వాహనాలు

- ఇంధన పొదుపుకోసం రెండు కార్లతో మోడీ పయనం
- ఢిల్లీవీధుల్లో కనిపించిన దృశ్యాలు

**న్యూఢిల్లీ,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**
ప్రధాని మోదీ చెప్పినట్లుగానే తన భద్రతా కాన్వాయ్ కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన భద్రతా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ఇంధనం పొదుపుకోసం తన కాన్వాయ్ లో 50 శాతం వాహనాలను తగ్గించాలని ఆదేశించిన కొద్దిగంటల్లో అమలు చేసారు. కేవలం రెండు కార్ల కాన్వాయ్ తో ప్రయాణం చేస్తున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్‌లో కేవలం రెండు వాహనాలు మాత్రమే కనిపించడం చర్చనీయాంశమైంది.ఢిల్లీ వీధుల్లో ప్రధాని మోదీ కాన్వాయ్ దృష్యాలు కనిపించాయి. వీటికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ఏడాది పాటు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా.. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ప్రధాని మోదీ ఆదేశించారు.

# బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

- ఆయనను రక్షించాల్సిన అవసరం మాకేముంది
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



2

# రొయ్యల ఫీడ్ ధరలో ఆక్వా రైతుల కుదేలు



వెంటనే రైతులను ఆదుకోవాలి
కేంద్రానికి చంద్రబాబు లేఖ

2

# తప్పు చేస్తే ఎంతటివారైనా శిక్షార్హులే

- బండి భగీరథ్ విషయంలో వెనకడుగు లేదు
- మంత్రి సీతక్క స్పష్టీకరణ



**మహబూబాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**
భగీరథ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా తాత్సారం చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోక్సో కేసు నమోదు చేశామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కారణంగా కేసు నమోదు చేయడంలో ఒక్క రోజు ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి సీతక్క ఒప్పుకున్నారు.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన కేసు వివాదంపై మంత్రి సీతక్క స్పందించారు. కేంద్ర మంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందేనని అన్నారు.

వివరాలు 2లో

# పోక్సో కేసును కులానికి ఆపాదించే యత్నం

ఇది కుల సమస్య కాదని గుర్తించాలన్న గంగుల



2

# నీట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

## తమిళనాడు సిఎం విజయ్ డిమాండ్



**చెన్నై,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**
దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే 'జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీ'ని (నీట్-యూజీ) మొత్తానికే రద్దు చేయాలని తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కావడం, పరీక్ష రద్దు వంటివి.. వ్యవస్థాగత లోపాలకు నిదర్శనమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటినుంచి నీట్‌ను తమిళనాడు వ్యతిరేకించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ పరీక్షతో గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు, తమిళ మాధ్యమానికి చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లను భర్తీ చేసేందుకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి సీఎం విజయ్ విజ్ఞప్తి చేశారు. నీట్ రద్దు చేయడం ద్వారా రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు.

# విపక్షనేతల అంటే లెక్కలేదా ?

## - మోడీ తీరుపై మండిపడ్డ విహెచ్

హైదరాబాద్,మే 13 (నేషనలిస్ట్ వాయిస్)

మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యం అంటే లెక్కలేకుండా పోయిందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు.మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు

# తప్పు చేస్తే ఎంతటివారైనా శిక్షార్హులే

మొదటిపేజీ తరువాయి

ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయడం కాలయాపన కోసం కాదని, నిజానిజాలు వెలికితీయడానికేనని పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఎంతటి వారైనా పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబాలు మహిళలను గౌరవించాలని, ప్రజలను ప్రేమించాలని ఈ సందర్భంగా సీతక్క విజ్ఞప్తి చేశారు. బాలికపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నట్లు సమాచారం. బుధవారం పోలీసుల ఎదుట భగీరథ్ హాజరుకావాల్సి ఉంది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నెల 15వ తేదీన విచారణకు హాజరవుతానని పేర్కొంటూ పేట్ బషీరాబాద్ పోలీసులకు, సిట్ అధికారులకు ఈ-మెయిల్‌తో పాటు భగీరథ్ ఓ లేఖ పంపించారు.

# ఫోక్సో కేసును కులానికి ఆపాదించే యత్నం

మొదటిపేజీ తరువాయిహైదరాబాద్,మే13(నేషనలిస్ట్ వాయిస్)

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ విషయంలో బీఆర్ఎస్ భాధితురాలి పక్షాన ఉందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నేతల ఒత్తిడితోనే కేంద్ర మంత్రి కొడుకుపై కేసు నమోదు చేశారన్నారు. బండి సంజయ్ కొడుకు పోక్సో కేసును కులానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కుల సమస్య కాదు. లా అండ్ ఆర్డర్ సమస్య. నిన్న కరీంనగర్ లో బెదిరింపు ధోరణిలో మాట్లాడిన బండి సంజయ్ ఎవరి అంతు చూస్తావ్..? బాధితురాలిని అంతం చేస్తావా, లేకపోతే ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళను అంతం చేస్తావా..? అని గంగుల ప్రశ్నించారు. చట్టానికి, పోలీసులకు బండి సంజయ్ కుమారుడు సహకరించాలన్నారు. కాగా బండి సాయి భగీరథ్‌పై ఇప్పటికే పోక్సో కేసు నమోదుచేసిన పోలీసులు.. అతడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తాజాగా కొన్ని సెక్షన్లను అదనంగా చేర్చారు. పోక్సో చట్టం సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జత చేశారని తెలిసిందే. ఇంతకుముందు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో చట్టం, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారి రితిరాజ్‌కు అప్పగించిన నేపథ్యంలో వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.

# రొయ్యల ఫీడ్ ధరలో ఆక్వా రైతుల కుదేలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరగడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదల వల్ల రైతులపై పడుతున్న భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతుల ఇబ్బందులపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. అలాగే, ముడి పదార్థాల ధరలను నియంత్రించేందుకు కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆక్వా రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఫీడ్ ధరల పెరుగుదల కారణంగా రైతుల పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని, ఒక్కో టన్ను ఫీడ్‌పై సుమారు రూ.25 వేల వరకు అదనపు భారం పడుతోందని లేఖలో పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రొయ్యల సాగు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ అవసరాలకు సరిపడా ముడి పదార్థాల లభ్యత ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. సోయాబీన్ మీల్, సోయా ఆయిల్ దిగుమతులపై సడలింపులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ల్గ÷తులకు అందుబాటు ధరల్లో రొయ్యల ఫీడ్ లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే, ఫీడ్ ధరల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్

మొదటిపేజీ తరువాయిహైదరాబాద్,మే 13 (నేషనలిస్ట్ వాయిస్)

హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు.పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# రొయ్యల ఫీడ్ ధరలో ఆక్వా రైతుల కుదేలు

అమరావతి,మే13 (నేషనలిస్ట్ వాయిస్) మొదటిపేజీ తరువాయి

రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరగడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదల వల్ల రైతులపై పడుతున్న భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతుల ఇబ్బందులపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. అలాగే, ముడి పదార్థాల ధరలను నియంత్రించేందుకు కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆక్వా రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఫీడ్ ధరల పెరుగుదల కారణంగా రైతుల పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని, ఒక్కో టన్ను ఫీడ్‌పై సుమారు రూ.25 వేల వరకు అదనపు భారం పడుతోందని లేఖలో పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రొయ్యల సాగు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ అవసరాలకు సరిపడా ముడి పదార్థాల లభ్యత ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. సోయాబీన్ మీల్, సోయా ఆయిల్ దిగుమతులపై సడలింపులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ల్గ÷తులకు అందుబాటు ధరల్లో రొయ్యల ఫీడ్ లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే, ఫీడ్ ధరల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.

# బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,మే13(నేషనలిస్ట్ వాయిస్)

పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ ÷ూఎఖీతో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

పుదుచ్చేరి,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

# ఎన్‌టిఎ వైఫల్యంతో విద్యార్థులకు శాపం !

కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయితే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పిచడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేందప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది.ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యంగానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

# సామాజిక సేవల్లో ఆదర్శంగా నిలుస్తున్న నవ లిమిటెడ్

**-భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట-పాల్వంచ నవ ఆధ్వర్యంలో సరోజ వృద్ధాశ్రమానికి వస్తువుల వితరణ**

భద్రాద్రి కొత్తగూడెం,మే13(నేషనలిస్ట్ వాయిస్):



సామాజిక సేవలకు కేరాఫ్ గా నవ లిమిటెడ్ నిలుస్తుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అన్నారు. పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా బుధవారం భద్రాచలం మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ (సరోజ వృద్ధాశ్రమం)కు వంట సామాగ్రి పరుపులు మంచాలు గృహోపకరణాలు వితరణగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. సేవే లక్ష్యంగా తన వంతు సహాయ సహకారాలు అందించడం హర్షనీయమన్నారు. మానవతా దృక్పథంతో సరోజ వృద్ధాశ్రమానికి అవసరమయ్యే వివిధ రకాల వస్తువులు అందించడం గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. భవిష్యత్తులో కూడా నవ సి.ఎస్.ఆర్ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించాలని సూచించారు. డిజిఎం(ఫైనాన్స్) ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థ సమాజాభి వృద్ధికి గత 46 సంవత్సరాలుగా చేస్తున్న ఆరోగ్యం విద్య జీవనోపాధి కార్యక్రమాల గురించి వివరించారు. మానవసేవ వలంటరీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సరోజ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధుల అవసరాలను 'నవ లిమిటెడ్' మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువెళ్లగా వారు తక్షణమే స్పందించి వంట సామాగ్రి పరుపులు మంచాలు గృహపకరణాలు దోమతెరలు దుప్పట్లు కండువాలు అందజేసినందుకు నవ లిమిటెడ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సి.ఎస్.ఆర్ సి.హెచ్ శ్రీనివాస్ రావు, శ్రావణ్, సాయి, సి ఎస్ ఆర్ సిబ్బంది వృద్ధులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 13 నేషనలిస్ట్ వాయిస్:

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి-రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ అంకిత్ మొక్కజొన్న కొనుగోళ్లపై క్షేత్రస్థాయి పరిశీలన**





భద్రాద్రి కొత్తగూడెం,మే13(నేషనలిస్ట్ వాయిస్):

జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు నిల్వ లోడింగ్ రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు. మొదటగా ఇల్లందు వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు కొనుగోలు వివరాలు గోదాముల సామర్థ్యం హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ కమిటీ ప్రాంగణంలోని గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను స్థానిక కూలీల ద్వారా అదనపు లోడింగ్ పనులు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా రోజువారీ చెల్లింపులు వెంటనే చేపట్టి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ నిల్వ స్థలాల కొరత నివారణకు గిరిజన భవనాలు కళాశాలల ఫంక్షన్ హాల్స్ వంటి ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. రవాణా ప్రక్రియ వేగవంతం చేసేందుకు ట్రాక్టర్లు, డీసీఎంలను కూడా వినియోగించుకోవాలని రెండు రోజుల్లో లోడింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేపల్లెవాడలోని చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం గన్ని బ్యాగుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని బ్యాగుల కొరతపై డీఎం మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి వెంటనే 50 వేల గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 17 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొమరారం కొనుగోలు కేంద్రంలోని నిల్వలను కూడా కారేపల్లి గోదాములకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కారేపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉన్నందున అక్కడ నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్న నిల్వలు రవాణా సదుపాయాలు హమాలీల అందుబాటు గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు. ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పెట్రాల చిలక గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన రెండు గోదాములు ఉండగా వాటికి 10 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు వివరించారు. వెంటనే ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు పొందాలని తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా రవాణా కోసం తగినన్ని లారీలు ఏర్పాటు చేసి నిల్వల తరలింపును వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో సుమారు 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా వెంటనే స్పందించి ట్రాక్టర్లలో ఉన్న మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర...

# ధాన్యం కొనుగులో జాప్యం వుండదు

మెదక్ మే13 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిది :



ధాన్యం కొనుగోలులో జాప్యం ఉండదని మెదక్ జిల్లా కోపరేటివ్ అధికారి కరుణాకర్ వెల్లడించారు. జిల్లాలో రైతులు తీసుకువచ్చే ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కోపరేటివ్ అధికారి కరుణాకర్ మీడియాకు తెలిపారు. ఫ్యాక్స్ సెంటర్లు జిల్లాలో 268 సెంటర్లు సన్న ధాన్యం 80 మెట్రిక్ టన్నులు ఇప్పటి వరకు 88,106 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేశామని చెప్పారు. 21 వేల 208 రైతులకు జమా చెయ్యడం జరిగిందనిన్నరు. ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా ధాన్యం సేకరణ చేపడుతోందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు, తూకం యంత్రాలు, హమాలీలు రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచామని చెప్పారు. పెడ్డింగ్ లొ వున్నా ఫ్యాక్స్ సెంటర్లు తొందరలోనే భర్తీ చేస్తామని వివరించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఖాళీ కేంద్రం.. నిండిన రిజిస్టర్ అంగన్‌వాడీ అక్రమాలపై విజిలెన్స్ పంజా!

**- పిల్లలు లేకున్నా 'ప్రజెంట్'! - మైసన్నగూడెం కేంద్రంపై విజిలెన్స్ సభ్యుడు**

**- డాక్టర్ విజయకృష్ణ ఆగ్రహం**

జంగారెడ్డిగూడెం, మే 13:(నేషనలిస్ట్ వాయిస్)



అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యంపై విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ ప్రీ-స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. విజయకృష్ణ కేంద్రానికి వెళ్లేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. అయితే లోపల ఒక్క విద్యార్థి కూడా కనిపించలేదు. ఆశ్చర్యకరంగా హాజరు పట్టీలో మాత్రం పిల్లలందరూ వచ్చినట్లుగా సంతకాలు (ప్రజెంట్) చేసి ఉండటాన్ని ఆయన గుర్తించారు. కనీసం కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్ గానీ, హెల్పర్ గానీ అందుబాటులో లేకపోవడంపై ఆయన మండిపడ్డారు. "పిల్లలు లేరు, సిబ్బంది లేరు.. కానీ రిజిస్టర్‌లో మాత్రం అందరూ ఉన్నట్లు చూపడం ఇదెక్కడి చోద్యం?" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఈ అంగన్‌వాడీ కేంద్రం సక్రమంగా తెరవడం లేదని, విద్యార్థులు రాకపోయినా రికార్డులు మారుస్తున్నారని, వర్కర్ తన ఇష్టారాజ్యంగా అప్పుడప్పుడు వచ్చి వెళ్తున్నారనే ఫిర్యాదులు రావడంతోనే ఈ ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు విజయకృష్ణ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, విధులకు గైర్హాజరవుతూ రికార్డులను తారుమారు చేస్తున్న నిర్వాహకులతో పాటు, పర్యవేక్షణలో విఫలమైన సూపర్వైజర్‌పై వెంటనే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. చిన్నపిల్లల పౌష్టికాహారం, విద్య విషయంలో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# బైకును ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి

**- కారులోని వ్యక్తులు వెంటనే పరార్**

హైదరాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

హైదరాబాద్ నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులు మౌలాలికి చెందిన గణెశ్, గంగాధర్‌గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ప్రతిరోజు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాచారం పోలీస్ స్టేషన్ వద్ద మృతుల బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ

మెదక్, మే,13. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:



మెదక్ జిల్లా యందు గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియ జేయునది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2026 - 27 విద్యా సంవత్సరంలో 1వ తరగా ఇశీగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు3, బాలికలు3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానించినైనది. విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2019 నుండి 31-05-2020 లోపు జన్మించిన వారై ఉండవలెను. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీక రించబడిన మీ సేవ నుండి పొందిన కులము , 01-04-2026 వ్రాత తీసుకున్న ఆదాయము, నివాస దృవీకరణ సర్టిఫికేట్ ,విద్యార్థి పుట్టిన తేది ధ్రువీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1,50,000/- పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు తపరచవలయును.దరఖాస్తులను ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, 2వ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 17 లో గల జిల్లా గిరిజ భివృద్ధి అధికారి కార్యాలయము, మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగల దరఖాస్తులను తేది:- 18-05-2026 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికా ర్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది :22-05-2026 రోజున ఉదయం 11:00 గంటల ల్లా కలెక్టర్ మెదక్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో ఎంపిక కమిటి ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును. కావున ఈ అవకాశామును విద్యార్థిని విద్యార్థ తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఐ రాజేశ్వర్ వివాహ వేడుకకు హాజరైన ప్రజాప్రతినిధులు

ఏర్గట్ల మే 13 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)

ఎర్గట్ల: ఎర్గట్ల మండల సబ్ ఇన్ స్పెక్టర్ పడాల రాజేశ్వర్ వివాహ రిసెప్షన్ వేడుకకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపల్లి జీవన్ రెడ్డితో కలిసి ఎర్గట్ల సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, దొంచందా సర్పంచ్ పెద్దకాపుల శ్రీనివాస్, తాళ్ల రాంపూర్ సర్పంచ్ బెజ్జరపు పావని -భానుచంధర్, మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెళ్లి వేడుకకు విచ్చేసిన అతిథులు ఎస్ఐ రాజేశ్వర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మన తెలంగాణ బహుజనులకు ఓసీలకు తప్ప మనకు సొంత పార్టీ పెట్టే దమ్ము లేదా

హైదరాబాద్ (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)మే 13



అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్టీ రామారావు దగ్గర నుంచి ఎంజీఆర్ దగ్గర నుంచి బాల్ తాకిరే దగ్గర్నుంచి మమత బెనర్జీ దగ్గర్నుంచి కరుణానిధి దగ్గర నుంచి మనం చూసుకుంటే ప్రతి వారు స్టేట్ పార్టీలు పెట్టు కొని వాళ్ళ సొంత రాష్ట్రాన్ని వాళ్ళ పద్ధతులని వాళ్ళ సంస్కృ తిని రక్షించుకున్నారు మరి తెలం గాణ వాళ్లకు ఆత్మగౌరవం లేదా మన తెలంగాణ బహుజనలకు ఆత్మ గౌరవం ఉంటే మనము సొంత పార్టీలు పెట్టుకోవాలి కదా దానికి డబ్బే ఎక్కువ అవసరమా లేకపోతే మనం ఓటు వేసి గెలిపించుకుందామా టీవీకే పార్టీ లాగా తమిళనాడులో విజయ్ ని గెలిపించినట్టు లేకపోతే ఈ ఢిల్లీ పార్టీల ముందు మోకరిల్లు కుందామా ఎందుకంటే ఢిల్లీ పార్టీలు ఉంటే ఇక్కడి నుంచి పెట్టెలు మోసుకోవడమే తప్ప ఏమీ డెవలప్మెంట్ ఉండదని అందుకనే మన బహుజన సొంత పార్టీ తెలంగాణలో వచ్చి చదువు ఆరోగ్యం ఫ్రీగా ఉంటే చాలు అని ఎక్కువ శాతంమంది అనుకుంటున్నారు మీరే ఇప్పుడు కేంద్ర పాలిత రాష్ట్రాలని తిరిగి వెళ్లి చూసి ఆలోచించండి మరి తమిళనాడు రెండవ ప్రాధాన్యత ఉందని ఇండస్ట్రీలో 17% జిఎస్టి భారతదేశానికి కాంట్రిబ్యూట్ చేస్తుందని అది మీరే ఆలోచించండి డెవలప్మెంట్ అ అండర్ డెవలప్మెంట్ మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను ఇట్లు మీ రమేష్ బహుజన సుప్రీంకోర్టు అడ్వకేట్ జైహింద్ జై తెలంగాణ

# పోతరాజుపల్లి కమాన్‌కు నూతన శోభ

### ఆరు దశాబ్దాల చరిత్రను స్మరింపజేస్తూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి స్వాగత తోరణం ఘనంగా ప్రారంభోత్సవం

తూప్రాన్, మే , 13. నేషనలిస్ట్ వాయిస్

తూప్రాన్ మండల పరిధిలోని పోతరాజు పల్లి చౌరస్తా వద్ద ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించేలా నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి స్వాగత తోరణం (కమాన్) బుధవారం వైభవంగా ప్రారంభమైంది. వైశాఖ బహుళ ఏకాదశి బుధవారం ఉదయం 5:15 గంటలకు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి స్వాగత తోరణ ప్రారంభోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోరతులు, స్వామివారి నామస్మరణతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. పోతరాజుపల్లి కమాన్ నేడు కేవలం ఒక స్వాగత తోరణం మాత్రమే కాకుండా, భక్తి, విశ్వాసం, కుటుంబ సేవా సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ కమాన్ భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచింది. 1967 సంవత్సరంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకులు స్వర్గీయ శ్రీ మన్నె రాజేశ్వర్ రావు -- సరోజినీదేవి దంపతులు తమ వంతు సేవాభావంతో నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవ స్థానానికి అనుబంధంగా పోతరాజు పల్లి చౌరస్తా వద్ద ఈ కమాన్‌ను నిర్మించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వేలాది మంది భక్తులు ఈ కమాన్ వద్ద ఆగి స్వామివారిని దర్శించుకుని తమ కోరికలు కోరుకునే వారు. కోరికలు నెరవేరిన అనంతరం నాచారంగుట్టకు చేరుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా మారింది. కాలక్రమేణా జాతీయ రహదారి విస్తరణ పనులతో కమాన్ మధ్యలోకి రావడం, భారీ వాహనాలు ఢీకొనడం వల్ల పాత కమాన్‌కు బీటలు రావడంతో స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని మన్నె కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు.

దీనికి స్పందించిన శ్రీ మన్నె రాజేశ్వర్ అశోక్ కుమార్ గారు నూతన కమాన్ నిర్మాణానికి హామీ ఇచ్చి, అత్యంత శోభాయ మానంగా ఆధునిక హంగులతో కమాన్‌ను పునర్ని ర్మించారు.
స్వర్గీయ శ్రీ మన్నె రాజేశ్వర్ రావు -- సరోజినీదేవి గార్ల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శ్రీ మన్నె రాజేశ్వర్ అశోక్ కుమార్ గారు, ధర్మపత్ని శ్రీమతి పుష్పలత గారితో కలిసి ఈ మహత్తర నిర్మాణాన్ని చేపట్టారు. వారి కుటుంబ సభ్యులు శ్రీమతి ఽ శ్రీ మన్నె అశోక్ విశాల్, శ్రీమతి ఽ శ్రీ మన్నె అశోక్ క్రాంతి, ఆశకి సుమన్, శ్రీయన్ రాజ్, అనన్య మన్నె, అనైరా మన్నె తదితరులు ఈ సేవా కార్యక్రమంలో భాగ స్వాములయ్యారు. ఈ కార్య క్రమానికి దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు శ్రీ అంజిరెడ్డి, శ్రీ వంటేరు యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ బొంది రజని రవీందర్ గౌడ్ గారు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమతి యంజాల కీర్తన విఠల్ రెడ్డి గారు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి బొడ్డు రాధాకుమారి శ్రీనివాస్, ఐలేని యాదవ్, నాచారంగుట్ట దేవస్థాన చైర్మన్ శ్రీ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, ఈవో శ్రీ బెల్లంకొండ రంగాచారి, మాజీ ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జెడ్పీటీసీ సత్యనారాయణ గౌడ్, ఇస్లాంపూర్ నరేందర్ రెడ్డి, మహమ్మద్ హమ్మద్, బుక్క విజయ్ కుమార్, పోతరాజు ధనరాజ్, కుమ్మరి చెలిమెల రాములు, కుమ్మరి రఘుపతి, కుమ్మరి రమేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, చాకరిమెట్ల హనుమాన్ దేవాలయ చైర్మన్, చాకరిమెట్ల ఆలయ ప్రధాన పూజారి ఆంజనేయ శర్మ, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బొల్లేబోయిన మల్లేష్ యాదవ్ , అంజయ్య యాదవ్, పఠాన్ చేరు ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, దామోదర్ రెడ్డి, నారాయణ చారి, బాలమల్లేష్, శంభయ్యా, మాజీ కౌన్సిలర్ దుర్గా రెడ్డి, తదితర ప్రము ఖులను ఆహ్వానించి ప్రారంభించారు. అలాగే శ్రీ జగ్గయ్యగారి శేఖర్ గుప్త, శ్రీమతి దేశపతి ఉషశ్రీ, కిష్టయ్య, శ్రీమతి కర్రె వర్చు, శ్రీ కొత్తపల్లి శ్రీనివాస్, శ్రీ జగ్గన్నగారి సురేందర్ రెడ్డి, శ్రీ కె.ఎస్.కురుముల రావు, శ్రీ రుద్ర శ్రీహరి, శ్రీనాయకం శ్రీనివాస్, కూచవరం సంతోష్ కుమార్, శ్రీ బెల్లం కొండ జగన్నాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.









# తూప్రాన్ టోల్ గేట్ వద్ద హై అలర్ట్

### -బక్రీద్ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణాపై ఉక్కుపాదం-ప్రత్యేక చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్-ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసులకు ఆదేశాలు-ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరిక-పోలీస్ స్టేషన్లలో పారదర్శకత పెంచేందుకు ఇన్ సైడ్ లో సీసీ కెమెరాల ఏర్పాటు

తూప్రాన్, మే 13. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించు కొని మెదక్ జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. పండుగ సమయంలో శాంతిభద్రతలు భంగం కలగకుండా చూడటంతో పాటు పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం తూప్రాన్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ పలు కీలక సూచనలు చేశారు. బక్రీద్ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల గుండా రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని పూర్తిస్థాయి లో తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అను మానాస్పద వాహనాలను తప్పనిసరిగా నిలిపి తనిఖీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్య కలాపాలు, అనుమానాస్పద కదలి కలపై ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించ వద్దని హెచ్చరించిన ఎస్పీ, చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడా అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి లోపం ఉండ కూడదని ఆదేశించారు. పశువుల రవాణా పై తనిఖీలను మరింత సమర్థ వంతంగా నిర్వహించేందుకు వెటర్నరీ శాఖ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు నిర్వహించే సిబ్బంది తప్పని సరిగా ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు విని యోగించాలని, భద్రతా ప్రమా ణాలను కచ్చితంగా పాటిం చాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు స్థానిక పోలీసులకు లేదా డయల్--100కు సమాచారం అందించాలి. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసు కోకూడదు. చట్టవ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. అనంతరం తూప్రాన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, ఫైళ్లు పరిశీలించి సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వ హించారు. ప్రజలతో మరింత మర్యాద పూర్వకంగా, బాధ్యతా యుతం గా వ్యవహరించాలని సిబ్బంది కి సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో సానుకూల ధోరణితో వ్యవహరించడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగు తుందని తెలిపారు. మెదక్ జిల్లాలోని 21 పోలీస్ స్టేషన్లలో ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కార్యాలయం, రైటర్ రూమ్, లాకప్ ప్రాంతాలతో పాటు స్టేషన్ అంతర్గత భాగాల్లో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంతో అనుసంధానం చేసినట్లు తెలిపారు. దీని ద్వారా పోలీస్ స్టేషన్లలో పారదర్శకత పెరుగుతుందని, సిబ్బంది పని తీరులో బాధ్యతాయుతమైన మార్పులు వస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు సాంకేతికతను వినియోగి స్తున్నామని, పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువవుతోందని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీ కార్య క్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

















# ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 13 నేషనలిస్ట్ వాయిస్;**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా రవాణా శాఖ అధికారి గోపి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్టార్ 1, 2, 3, 4 లకు సంబంధించిన ట్రాన్స్ పోర్ట్ గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 6 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని ఒక రోజులో దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యం తరలిస్తున్న లారీలను అటవీ చెక్ పోస్ట్ ల వద్ద ఆపకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లారీల డ్రైవర్లు, సిబ్బందికి రైస్ మిల్లుల వద్ద త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ లో నమోదు ప్రక్రియ త్వరగా చేపట్టాలని, కొనుగోలు చేసే సమయంలో తడిసిన ధాన్యాన్ని కేటాయించబడిన రైస్ మిల్లులకు మాత్రమే పంపించాలని, రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం గుల్లకోట, మిట్టపల్లి లలో గల శివ సాయి, శ్రీరామచంద్ర, శ్రీరామ రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి బ్రహ్మారావు, లక్షెట్టిపేట మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లు యజమానులకు పలు సూచనలు చేశారు. కేటాయించబడిన వరి ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, వరి ధాన్యం దిగుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. తదనంతరం కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గాను గోదాముగా మార్చిన దండేపల్లి మండలం లింగాపూర్ లో గల రామ్ లక్ష్మణ్ డిఫాల్టర్ రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడి కేటాయించబడిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం శుభకార్యం మధ్యాహ్నం విషాదం

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

**మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) మే 13**

క్షతగాత్రులను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుభకార్యానికి వెళ్తున్న ఓ వాహనం క్రిస్టియన్‌పల్లి సమీపంలో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో సుమారు 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని, చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి బాధితులను ఆత్మీయంగా ఓదార్చి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వైద్యులతో మాట్లాడి, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల చికిత్సలు తక్షణమే అందించాలని, బాధితుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ నాయకులు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శిశు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

## -జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి





**మెదక్, మే . 13. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

శిశు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. ఆడ శిశువును 3 లక్షలకు అమ్మిన తల్లి తండ్రులు కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులు తమ 4 వ శిశువును అమ్ముకున్నారనే విషయం మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టడం జరిగినది. ఇట్టి విచారణలో కన్న తల్లి తండ్రులు తమ పాపను 3 లక్షలకు అమ్ముకున్నారని నిర్ధారించుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ లో తగు చర్యల కొరకై పిర్యాదు చేయడం జరిగినది. ఇట్టి విచారణలో తెలిసినది కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులకు ఇదివరకే 3 సంతానం ఉండగా తేదీ 27.3.2026 నాడు మెదక్ లోని వీజఽ ఽశీంజూ్ఝుశ్రీ లో ఆడ పాప జన్మించడం జరిగినది. పాపను దంపతులిద్దరూ 3 లక్షలకు కొంత మంది మధ్యవర్తుల ద్వారా అల్లినగర్, ములుగు మండలం సిద్దిపేట జిల్లాకు చెందిన దంపతులకు విక్రయించడం జరిగించడం జరిగినది. ఇట్టి విషయం పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పాపను తీసుకువచ్చి మహిళా శిశు సంక్షేమ అధికారులకు అప్పగించడం జరిగినది అధికారులు సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు పాపను తదుపరి సంరక్షణ నిమిత్తం సంగారెడ్డి లోని శిశుగృహ కు తరలించి ఆశ్రయం కల్పించడం జరిగినది. జిల్లాలో అక్రమ దత్తత తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తూ, ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలంటే ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదింటి ఆడపడుచుల వివాహానికి అండగా ఉంటాం

## పటేల్ చెరువు తండా సర్పంచ్ శాంతి తులసీరామ్

**కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే : 14**

పేదింటి ఆడపడుచుల వివాహానికి అండగా ఉంటామని పటేల్ చెరువు తండా సర్పంచ్ శాంతి తులసి రామ్ అన్నారు. బుధవారము పటేల్ చెరువు గ్రామ పంచాయతీ పరిధి లోని పొట్టి గడ్డ తండాలో విస్లావత్ గోమ్లి భాయ్ భర్త హనుమంతు కుమార్తె వైష్ణ వివాహానికి గ్రామ సర్పంచ్ శాంతి తులసి రామ్ ఒక క్వింటాల్ సోనా బియ్యం, 15 కేజీల మంచి నూనె, 20 డబ్బాల కూల్ ఫిల్టర్ వాటర్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రతి ఆడపడుచు వివాహానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తండా ఉప సర్పంచ్ గోపాల్, వార్డు మెంబర్ గంగుబాయి గోపాల్, మాజీ వార్డు సభ్యులు లక్ష్మీ రాము, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జన గణనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్, మే , 13. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

జన గణనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. బుధవారం అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలోని జనగణన 2027 ను తాహాసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సస్ నిర్వహించబడుతోందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికి ఇప్పుడు 16వ జన గణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని, ఇందులో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు. జనగణన రెండు దశల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టి ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని చెప్పారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్, ఫోన్, ఇంటర్నెట్, తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని మొత్తం 33 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్గా భద్రపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్ బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల మే 13**

జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన బొడ్రాయి ఉత్సవాల్లో జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహి ళలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఇలాంటి ఉత్సవాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు.



# బండివారిగూడెంలో నవవధూవరులను ఆశీర్వదించిన

## - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**టి. నర్సాపురం, మే 13:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండల పరిధిలోని బండివారి గూడెం గ్రామంలో బుధవారం సందడి నెలకొంది. గ్రామానికి చెందిన సాయిల ప్రసాద్ మరదలు చింత నాగదుర్గ వివాహ వేడుకకు పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండివారి గూడెంలో జరిగిన ఈ వివాహ వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు కళ్యాణ వేదికపై నూతన వధూవరులను కలిసి, అక్షింతలు వేసి వారిని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో ఇటువంటి శుభకార్యాలు జరగడం ఆనందదాయకమని, ప్రసాద్ కుటుంబంతో ఉన్న అనుబంధంతో ఈ వివాహానికి హాజరైనట్లు పేర్కొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో పెళ్లి పందిరిలో సందడి మరింత పెరిగింది.



# బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

## - జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్

**దేవరకద్ర మే 13 నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలో భాగంగా దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి సమావేశం రైతు వేదిక దేవరకద్ర నందు బుధవారం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు అల్పాహార పథకాన్ని జూన్ నెల నుండి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని తెలిపారు మరియు కంప్యూటర్ ఆధారిత విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వము విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవరకద్ర మండల విద్యాధికారి పి బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర తాసిల్దార్ హర్షద్ ,ఎంపీడీవో శ్రీనివాసరావు మూసాపేట ఎంపీడీవో కృష్ణయ్య దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి మరియు ఎంఈఓ లు మురళీకృష్ణ ప్రకాష్ నాగయ్య ఉషారాణి మంజులత మరియు నియోజకవర్గ స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ లు ను వైస్ చైర్మన్లు వార్డ్ కౌన్సిలర్లు గ్రామ సర్పంచులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది చంద్రశేఖర్ గౌడ్ రాధిక శారద అనురాధ లక్ష్మమ్మ పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే చొరవతో రెండేళ్లుగా నిలిచిపోయిన ఘాట్ రోడ్డు పనులు ప్రారంభం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 13(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నుండి ఉట్నూరు వెళ్ళే ప్రధాన రహదారిపై ప్రయాణికుల ఇబ్బందులను గమనించి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తీసుకున్న ప్రత్యేక చొరవతో నేడు రోడ్డు మరమ్మత్తు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.గత రెండేళ్లుగా కెరమెరి ఘాట్ నుండి టింకపల్లి వరకు నిలిచిపోయిన ఈ పనుల గురించి ఎమ్మెల్యే గారు అసెంబ్లీలో మాట్లాడారు, పెండింగ్ బిల్లుల విషయంలో కాంట్రాక్టర్ ముంతాజ్ కు భరోసా ఇచ్చి పనులను ప్రారంభించారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పవర్‌గూడ నుండి టింకపల్లి వరకు ప్యాచ్ వర్క్ పనులు మొదలయ్యాయి. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో రోడ్డు ఇబ్బందులను తొలగించి, సురక్షిత ప్రయాణానికి బాటలు వేసి ప్రజల మధ్యలో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజల సమస్యలను నెరవేర్చుతున్న ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.



# జర్నలిస్టుల హక్కుల కోసం ఫెడరేషన్ నిరంతర కార్యాచరణ

**మహబూబ్నగర్ (నేషనలిస్ట్ వాయిస్) మే 13**

15 న తమిళనాడుకు జర్నలిస్టుల విజ్ఞాన యాత్ర టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ఫెడరేషన్ ను జిల్లాలో మరింత బలోపేతం చేస్తాం జర్నలిస్టుల హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నిరంతర కార్యాచరణ కొనసాగి స్తుందని ఆ సంఘం రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ చెప్పారు. బుధవారం మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ లో జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో డాక్టర్ బండి విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల అందరికీ జిల్లా అక్రిడి యేషన్ కమిటీ ఆమోదం మేరకు ఒకే విడతలో కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి నిధులతో నిరంతర సంక్షేమం కొనసాగడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు ఆదర్శంగా తీసు కోవాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రక్రియ పైనా సమాలోచనలు జరుగుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. 25 సర్వే నంబర్ లో ప్రభుత్వ అనుమతులతో చేపట్టిన జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణ పనులను ఆటంకపరచవదని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




మహబూబ్ నగర్ లో జర్నలిస్టులకు కనీస అవసరమైన గూడు గోడు జీవితకాల సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ ఫెడరేషన్ జిల్లా కమిటీలోకి నూతన సభ్యులను ఆహ్వానించారు. కటికే రవిందర్ జీ (సీనియర్ జర్నలిస్ట్) శ్రీనివాస్ గౌడ్ (ఆర్కే న్యూస్), రామకొండ (మెగా టీవీ), శ్యామూల్ సుందర్ చారి (ప్రజా కలం పత్రిక), అరగిద్ద అనిల్ కుమార్ నేటి నుండి ఫెడరేషన్ కార్యకలాపాల్లో అధికారికంగా పాల్గొంటారని తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు త్వరలో మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గ కమిటీలను నియమిస్తామని, ఆర్థిక కార్యకలాపాల్లో మరింత పారదర్శకత కోసం బ్యాంకు ఖాతాను ప్రారంభించ నున్నట్లు తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి రఫీ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటుందని అలాంటి నాయకత్వం ఉన్నదని తెలిపారు. జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లభించిందని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి ప్రోత్సాహం మరవలేనిదని కొనియాడారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండి టి నర్సిములు మాట్లాడుతూ శక్తి మేరకు ఫెడరేషన్ బలోపేతం చేద్దామని సూచించారు.

15న తమిళనాడుకు జర్నలిస్టుల విజ్ఞాన యాత్ర

ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న జర్నలిస్టులకు విజ్ఞాన యాత్ర చేపట్టామని ఈ సందర్భంగా డాక్టర్ బండి విజయ కుమార్, మొలకలపల్లి గోపాల్ తెలిపారు. బెంగళూరు, ఊటీ, కేరళ వరకు యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ యాత్రలో ఫెడరేషన్ ఫౌండర్ సభ్యులు, జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు ఆసక్తి కలవారు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమాకాంత్ రెడ్డి లింగగళ్ల నరసింహులు, ఫౌండర్ మెంబర్/ట్రెజరర్ ఏముల నర్సిములు, జాతీయ కమిటీ సభ్యులు మోయిజ్, సభ్యులు శ్యాముల్ సుందర్ చారి, ఖాజా మైనోద్దీన్, కృష్ణ మనోహర్ గౌడ్, జి. రామకృష్ణ, జడ్చర్ల కమిటీ బాధ్యులు ఎం. దాసు,జంగం దిలీప్ కుమార్ , కాడం రాఘవేందర్, మిట్టమీది బాలరాజ్ లు తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యం

## - ఎమ్మెల్యే జిఎంఆర్









**దేవరకద్ర మే 13 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడమే తమ కర్తవమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని కురుమూర్తి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. దేవస్థానం నూతన చైర్మన్గా బత్తుల బాలరాజు పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకార సభలో దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ. శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో భాగంగా ముఖ్యమంత్రి ని స్వయంగా కురుమూర్తి దేవస్థానానికి తీసుకు రావడం జరిగిందని, ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి బ్రిడ్జ్ ప్రజలకు అందుబాటు లోకి వస్తుందని ఆయన తెలియజేశారు. అంతేకాక దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ( కాటేజెస్, కళ్యాణమండపం) అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపామని, అదేవిధంగా దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించి పలువురు దాతలను సంప్రదిస్తు న్నామని ఆయన అన్నారు. అదేవిధంగా స్నేహ కంపెనీ యజమాన్యంతో చర్చించి, వారితో ఆలయ మహా మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు, పేదల తిరుపతి గా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, కురుమూర్తి దేవస్థానాన్ని యాదగిరి గుట్టలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల పనిచేస్తున్నామని ఆయన అన్నారు.

నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని కోరుతూ, ఈ సందర్భంగా నూతన పాలకమండలికి ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

తదనంతరం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ..కురుమూర్తి స్వామి చాలా మహిమ గల దేవుడని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని, దేవుడి ఆశీస్సులతో ఇక్కడికి నాలుగు సార్లు రావడం జరిగిందని, నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయనపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి. స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమల శ్రీవారి చెంత దెందులూరు ఎమ్మెల్యే

## - కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న చింతమనేని ప్రభాకర్






**ద్వారకా తిరుమల, మే 13:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, 'చిన్న తిరుపతి'గా వెలుగొందుతున్న ద్వారకా తిరుమల క్షేత్రాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ బుధవారం ఉదయం సందర్శించారు. తన ధర్మపత్ని శ్రీమతి రాధారాణి మరియు కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, హారతి సేవల్లో పాల్గొన్నారు. సుమారు గంటకు పైగా ఆలయంలో గడిపిన ఆయన, గర్భాలయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, తీర్థ ప్రసాదాలను మరియు శ్రీవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: "ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నాను. ఆ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించేందుకు దైవబలం తోడవాలని స్వామివారిని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశాను."అని అన్నారు

అనంతరం, ఆలయానికి వచ్చే భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శీలం వెంకటేశ్వరరావు

**టీ. నర్సాపురం:మే 13 (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మొత్రపు శ్రీనివాసరావు పెద్ద కుమారుడి వివాహ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం వెంకటేశ్వరరావు హాజరయ్యారు. వివాహ వేడుకకు విచ్చేసిన శీలం వెంకటేశ్వరరావు నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందజేసి, అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వరరావుతో పాటు: ప్రముఖ నాయకులు బాబులు కూటమికి చెందిన వివిధ పార్టీల నాయకులుస్థానిక టీడీపీ కార్యకర్తలు మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు. వెంకటాపురంలో జరిగిన ఈ వివాహ వేడుకకు భారీ సంఖ్యలో బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు తరలి రావడంతో సందడి నెలకొంది.



# పోలీస్ కానిస్టేబుల్ ప్రకాష్ మాతృమూర్తి మృతి

## - పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ఏపీగుంట మే 13 (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, టి. నరసాపురం మండలం, ఏపీగుంట గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కంకిపాటి ప్రకాష్ మాతృమూర్తి కంకిపాటి మహాలక్ష్మి ఇటీవల కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం ఏపీగుంటలోని ప్రకాష్ నివాసానికి చేరుకుని, వారి కుటుంబాన్ని పరామర్శించారు. మహాలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ప్రకాష్‌ను మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు కీలక నేతలు శీలం వెంకటేశ్వరరావు, కాల్నిడి రాంబాబు, కాల్నిడి వెంకటరత్నం, స్థానిక ఎస్.ఐ జయబాబు అలాగే కూటమి నాయకులు తెలుగు యువత అధ్యక్షులు కాల్నిడి వాసు, ఏపీగుంట టీడీపీ గ్రామ అధ్యక్షులు సాధనల బూసిబాబు, ప్రధాన కార్యదర్శి కంకిపాటి బాబీ, చింతలపూడి నవీన్, పోలవరం ఏయం.సి డైరెక్టర్ తోమిదేళ్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ రమేష్ వర్మ, చిలక సుబ్బు తారక్, పూసం అంజిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు ఇస్త్రీన వీరబాబు, వంకాయల త్రిమూర్తులు, వేమా



సత్యనారాయణ, కాల్నిడి నారాయణ రావు, కాల్నిడి నాయుడు, పింగుల మధు, బూత్ ఇంచార్జ్ కాల్నిడి కుమార్ రాజ, తాటి రాము, మడకం జోగారావు, నారపాము దుర్గారావు, పరిటాల మంగరాజు, జబ్బ నాగరాజు, బీరం రాంపండు, బీరం సాయిబాబు, తోట రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రకాష్ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 13(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల 3 వ రోజు కార్యక్రమం లో భాగంగా కళాశాల యొక్క అన్ని విభాగాల కు సంబంధించి నిర్వహించబడిన వివిధ రకాల కార్యక్రమాలను ఫ్లెక్సీ ల రూపం లో కళాశాలలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కలశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో కళాశాల సాధించిన వివిధ కార్యక్రమాల యొక్క వివరాలతో ప్రతి విభాగం నుండి ఫ్లెక్సీలను ప్రదర్శించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా లక్ష్మీ నరసింహం గారు మాట్లాడుతూ ఈ రకమైన ప్రదర్శనల వల్ల విద్యార్థులు స్ఫూర్తిని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్దన్ మరియు ఎన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ తూడూరు దత్తాత్రేయ మరియు అన్ని విభాగాల ఫ్యాకల్టీ మెంబర్లు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**టి. నరసాపురం, మే 13:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టి. నరసాపురం మండలం ఏపీగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మడకం సోమరాజు, ఆయన కుమారుడు మడకం సంతోష్ అశ్వారావుపేటలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తండ్రీకొడుకులను ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో కుమారుడు సంతోష్ మృతి చెందాడు. తండ్రి సోమరాజుకు కాలు, చేయి విరిగి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలవరం నియోజకవర్గ శాసన సభ్యులు చిర్రి బాలరాజు బుధవారం బాధితుని నివాసానికి చేరుకుని, సోమరాజును మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు: శీలం వెంకటేశ్వరరావు (మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ మరియు కాల్నిడి రాంబాబు, కాల్నిడి వెంకటరత్నం, సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు,పూసం అంజిబాబు (ఏపీ ఆదివాసీ సంఘం అధ్యక్షులు),కూటమి నాయకులు తెలుగు యువత అధ్యక్షులు కాల్నిడి వాసు, ఏపీగుంట పంచాయతీ టీడీపీ అధ్యక్షులు సాధనల బూసిబాబు, ప్రధాన కార్యదర్శి కంకిపాటి బాబీ, చింతలపూడి నవీన్, పోలవరం ఏ.యంసి డైరెక్టర్ తోమిదేళ్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ రమేష్ వర్మ, చిలక సుబ్బు తారక్, బిసి సెల్ అధ్యక్షులు ఇస్త్రీన వీరబాబు, వంకాయల త్రిమూర్తులు, వేమా సత్యనారాయణ, కాల్నిడి నారాయణ రావు, కాల్నిడి నాయుడు, పింగుల మధు, బూత్ ఇంచార్జ్ కాల్నిడి కుమార్ రాజ, తాటి రాము,మడకం జోగారావు, నారపాము దుర్గారావు, పరిటాల మంగరాజు, జబ్బ నాగరాజు, బీరం రాంపండు, బీరం సాయిబాబు, తోట రామకృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొని బాధితులకు ధైర్యం చెప్పారు.

# గజ్వేల్ రోడ్డుపై ట్రాక్టర్లతో బైఠాయించిన రైతులు

**చేగుంట మే 13( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట మండలం మక్క రాజుపేట ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు, కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. అక్కడే చేగుంట, గజ్వేల్ రహదారిపై బైఠాయించి ట్రాక్టర్లు అడ్డుగా పెట్టి రాష్ట్రంలోక నిర్వహించారు, అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు, రాస్తరోకతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి



# సేంద్రియ ఎరువుల వినియోగంతో రైతులకు ఎంతో మేలు

## - కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ రేఖ

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే13 (నేషనలిస్ట్ వాయిస్)**

సేంద్రియ ఎరువుల వినియోగంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఈ.రేఖ సూచించారు. భీమడోలు మండలంలోని కె.అమరపేట గ్రామంలో ఆమె అధ్యక్షతన బుధవారం సమతుల్య ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రేఖ మాట్లాడుతూ రసాయన ఎరువులను పొలాల్లో విచక్షణారహితంగా వినియోగించడం వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం ఉండదని, నేల సారం తగ్గిపోతుందని చెప్పారు. సేంద్రియ ఎరువులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచటంతోపాటు పంటల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు తమ పొలాల్లో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, ఆయా పరీక్షల నివేదిక ఆధారంగా మట్టిలో ఏయే పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుసుకుని ఎరువులను వినియోగించుకుంటే సరిపోతుందన్నారు. జీవన ఎరువులు, వర్మీ కంపోస్ట్ ప్రాధాన్యత, వాటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో 60 మంది రైతులు పాల్గొన్నారు.







# గెద్దల దుర్గారావు కుటుంబానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరామర్శ





**టి. నరసాపురం, మే 13:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, టీ. నరసాపురం మండలం, ఏపీగుంట గ్రామానికి చెందిన గెద్దల శ్రీను తండ్రి గెద్దల దుర్గారావు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్ శీలం వెంకటేశ్వరరావు, కాల్నిడి రాంబాబు, కాల్నిడి వెంకటరత్నం బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని నివాసానికి వెళ్లిన నేతలు, దుర్గారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గెద్దల శ్రీనును, వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, దుర్గారావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ.. "ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని" హామీ ఇచ్చారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు: తెలుగు యువత అధ్యక్షులు: కాల్నిడి వాసు, ఏపీగుంట గ్రామ టీడీపీ అధ్యక్షులు సాధనల బూసిబాబు, ప్రధాన కార్యదర్శి కంకిపాటి బాబీ, చింతలపూడి నవీన్ అలాగే పోలవరం ఏఎంసీ డైరెక్టర్ తోమిదేళ్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చల వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ రమేష్ వర్మ, చిలక సుబ్బు తారక్, పూసం అంజిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు ఇస్టీన వీరబాబు, వంకాయల త్రిమూర్తులు, వేమా సత్యనారాయణ,గ్రామ నాయకులు: కాల్నిడి నారాయణ రావు, కాల్నిడి నాయుడు, పింగుల మధు, బూత్ ఇంచార్జ్ కాల్నిడి కుమార్ రాజ, తాటి రాము, ఎస్ఎంసీ చైర్మన్ మడకం జోగారావు, నారపాము దుర్గారావు, పరిటాల మంగరాజు, జబ్బ నాగరాజు, బీరం రాంపండు, బీరం సాయిబాబు, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన గెద్దల శ్రీను కుటుంబానికి కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# ఎండపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

**చింతలపూడి, మే 13: (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని ఎండపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యవసాయ శాఖ ఏడీ సుబ్బారావు, ఏవో మురళీకృష్ణ ఈ తనిఖీల్లో పాల్గొని కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు: సచివాలయ సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ధాన్యం విక్రయానికి వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో సాంకేతిక లేదా ఇతర సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే ఎండపల్లి కేంద్రంలో సేకరించిన ధాన్యంలో 80 శాతానికి పైగా మిల్లులకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాలనే వినియోగించుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.




# నిర్వాసితుల ఉద్యాన పంటలకు న్యాయమైన పరిహారం అందించాలి

## - జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి

**ఏలూరు, మే 13 (నేషనలిస్ట్ వాయిస్):**

ఏలూరు జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిమిత్తం భూసేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు, వారి ఉద్యాన పంటలకు నిబంధనల మేరకు పారదర్శకమైన ధరలను నిర్ణయించాలని జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ హాలులో ఆమె అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన జీవోలలో లేని పంటలకు కూడా జిల్లా స్థాయి కమిటీ ద్వారా చర్చించి న్యాయమైన రేట్లను నిర్ణయించాలని సూచించారు. ముఖ్యంగా: బుట్టాయిగూడెం మండలంలో భూసేకరణకు గురైన 3.46 ఎకరాల భూమిలో రైతు డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలలో ఈ పంటకు పరిహారం అంశం లేదని కలెక్టర్ గుర్తుచేశారు.అలాగే డ్రాగన్ ఫ్రూట్ సాగు అధికంగా ఉన్న అనంతపురం, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లోని అధికారులతో సంప్రదించి, అక్కడ అమలు చేస్తున్న రేట్లను అధ్యయనం చేసి రైతుకు నష్టం జరగకుండా రేటు ఖరారు చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో రైతులు అభ్యంతరాలు తెలపకుండా, వారు సంతృప్తి చెందేలా పరిహారం ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. "పంట సాగు వ్యయం, దిగుబడి మరియు ప్రస్తుత మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయి కమిటీ తగిన నిర్ణయం తీసుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. అలాగే బుట్టాయిగూడెం మండలం కుడలిపాడు, కూనవరం గ్రామ ప్రజల కోసం నిర్మిస్తున్న పునరావాస గృహాలను త్వరితగతిన పూర్తి చేసి వారికి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా "భూసేకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకగా ఉండాలి. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం జరగకూడదు." అని కె. వెట్రిసెల్వి, జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె. ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ జె.డి. ఎస్.కె. హబీబ్ భాషా, ఉద్యానవన శాఖ అధికారి కె. షాజానాయక్, పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఐ. శ్రీనివాసు, వెంకటరామన్నగూడెం శాస్త్రవేత్త డాక్టర్ సుశీల, బుట్టాయిగూడెం ఉద్యాన అధికారి ఎన్. ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరు

**హైదరాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (తి)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు.

# నెల్లూరు మహానాడును విజయవంతం చేద్దాం

## - శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపు

**పోలవరం, మే 13 (నేషనలిస్ట్ వాయిస్):**



తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవ ప్రతీకగా, కార్యకర్తల పండుగగా నిర్వహించే 'మహానాడు'ను ఈసారి నెల్లూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించబోతున్నామని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక వేడుకకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి దిగ్విజయం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహానాడు అనేది కేవలం ఒక సమావేశం మాత్రమే కాదని, అది పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి లక్ష్యాలను మరియు రాబోయే కాలంలో అనుసరించాల్సిన భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించే గొప్ప వేదిక అని అభివర్ణించారు. అలాగే "పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్త ఈ మహాసభకు హాజరై తమ ఐక్యతను చాటాలి. క్రమశిక్షణతో కూడిన మన కృషే పార్టీకి అసలైన బలం." అని కొవ్వాసు జగదీశ్వరి, శాప్ డైరెక్టర్ అన్నారు.అంతేకాకుండా పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడుతున్న నాయకత్వానికి అండగా నిలుస్తూ, ఈ సభను చరిత్రాత్మక విజయంగా తీర్చిదిద్దాలని నెల్లూరు గడ్డపై జరిగే ఈ మహానాడు తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కదిలివచ్చి ఈ పండుగను జయప్రదం చేయాలని జగదీశ్వరి ఆకాంక్షించారు.

# కళ్లాల సౌకర్యం లేక రైతులకు నష్టం

## అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం

## తక్కువ ధరలకు దళారులకు అమ్ముకునే దుస్థితి

**కాకినాడ,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**

ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు కళ్లాల సౌకర్యం లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధాన రహదారుల వెంబడి కొంతమంది రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. 17 శాతం తేమ ఉండాలనే రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సుమారు నాలుగు రోజుల పాటు ఎండలో ధాన్యాన్ని ఆరబోయాల్సి వస్తోంది. ఇటీవల రెండుసార్లు కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయింది. దీంతో, పచ్చి ధాన్యాన్ని దళారులకే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల సాధారణ రకానికి రూ. 1,725, 'ఎ' గ్రేడ్ రకానికి రూ. 1,740 మద్దతు ధర ఇవ్వాలి. దళారులు కొన్ని ప్రాంతాల్లో 1250 నుంచి రూ.1300, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 1,400 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో, బస్తాపై రైతులు రూ.300 నుంచి రూ.400 వరకూ నష్టపోయారు. దళారికి 75 కిలోల బస్తా రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చిందని వాపోయారు. 70 శాతం మంది ఈ విధంగానే ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు పక్రియ ప్రారంభించలేదు. తేమ శాతం నిబంధన వంటి కారణాల వల్ల వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల బస్తాను రూ.1,400 కే ఇచ్చేయాల్సి వచ్చిందని వాపోయారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. దీంతో, మద్దతు ధర లభించక అన్నదాతలు నష్టపోతున్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటికే 90 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చింది. ఇందులో ప్రభుత్వం కొన్నది 1.30 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఈ ఏడాది రబీలో ఎకరాకు సుమారు 45 బస్తాల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తున్న ధాన్యాన్ని నిబంధనల పేరుతో తిరస్కరిస్తుండడం, మేఘాలు, వర్షాలు భయపెడుతుండడంతో రైతులు గత్యంతరంలేని పరిస్థితుల్లో దళారులను తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రబీ సీజన్లో కాకినాడ జిల్లాలో 1.87 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.

మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284


# 'కాకతీయ కళల జాతర' ప్రారంభం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 13, (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

నగరంలోని కాళోజీ కళా క్షేత్రం వేదికగా 'కాకతీయ కళల జాతర' (ఓరుగల్లు మహా సాంస్కృతిక సమ్మేళనం) బుధవారం వైభవంగా ప్రారంభమైంది. "కాకతీయ వైభవాన్ని దండోరా వేద్దాం.. ఓరుగల్లు కళల పండుగ చేద్దాం" అనే నినాదంతో చేతనే కళా వేదిక ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓరుగల్లు గడ్డ వీరత్వానికే కాకుండా కళలు, సంస్కృతికి నిలయమని పేర్కొన్నారు. కాకతీయుల నాటి వైభవాన్ని,సాంప్రదాయ కళారూపాలను నేటి తరానికి చేరవేయడంలో ఇటువంటి జాతరలు కీలకమని తెలిపారు. కళాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు కళల ప్రాధాన్యతపై ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, కళాకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సాంస్కృతికా భిమానులు పాల్గొన్నారు.






# బండి భగీరథ్ అప్‌స్కాండింగ్

## నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం

**హైదరాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని.. అతడు పరారీలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తనపై లైంగిక దాడి చేశాడంటూ భగీరథ్‌పై బాలిక ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. దీంతో ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ భగీరథ్.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపి

## 6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**

బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

# ఆహార పరిరక్షణకు అధికారులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 13 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, మధ్యాహ్న భోజన పథకం కేంద్రాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి 45 రోజులకు ఒకసారి ఆసుపత్రుల డైట్ క్యాంటీన్ల లో తనిఖీలు చేపట్టి ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. స్ట్రీట్ ఫుడ్ వెండర్లు విక్రయిస్తున్న ఆహార పదార్థాలపై అనేక ఫిర్యాదు లు వస్తున్న నేపథ్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆహార భద్రత అత్యంత కీలకమని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల ని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, జిల్లా వైద్యశాఖ అధికారి



సాంబశివరావు, డి డబ్ల్యు ఓ రాజ్యమణి,, డీఈఓ రంగయ్య నాయుడు, ఇన్‌స్పెక్టర్ రఘుపతి, వివిధ శాఖల అధికారులు, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీగుంటలో వైభవంగా శ్రీ దాసాంజనేయ స్వామి అష్టమ వార్షికోత్సవాలు

**టి. నరసాపురం, మే 13:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం ఏపీగుంట గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ దాసాంజనేయ స్వామి వారి అష్టమ వార్షికోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అలాగే రంగపతి రాజు దివ్య క్షేత్రంలో కొలువుదీరిన స్వామివారికి 'శ్రీ రామ జై రామ జై జై రామ' అనే నామస్మరణతో మంగళ వారం నుండి గురువారం వరకు మూడు రోజుల పాటు ఈ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ రాత్రి 7 గంటల నుండి ఏపుగుంట గ్రామ ప్రజలచే భజన కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. మంగళ వారం వీరాంజనేయ రాజు, లక్ష్మీ సౌజన్య దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. బుధవారం 108 కలశాలతో గ్రామోత్సవం కన్నుల పండుగగా సాగింది. గ్రామ పురవీధుల్లో ఊరేగింపు అనంతరం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల కార్యక్రమంలో దాదాపు 200మంది పైగా భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అలాగే ఉత్సవాలా ముగింపు సందర్భంగా గురువారం భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరగనుంది అని తెలియజేసారు. ఈ ఉత్సవాలను ఆలయ నిర్మాణ కర్తలు వెంకట సూర్యనారాయణ రాజు, హనుమ



రామ భద్రరాజు (అంజిబాబు) నేతృత్వంలో, ఆలయ కమిటీ సభ్యులు మరియు ఏపీగుంట గ్రామ ప్రజల సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో రమేష్ వర్మ, బాలు, మధు, సాయి, సత్రం రాజు, వెంకటభద్రం, వెంకి, బి.వి.ఆర్.రాజు, పెద్దనాని తదితర ముఖ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

## కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని

## అదేబాటలో హోంమంత్రి అమిత్ షా

## పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట

**న్యూఢిల్లీ,మే13 (నేషనలిస్ట్ వాయిస్)**

పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్‌పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రొటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్‌పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్‌పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సమీక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

# 15న ఆధారాలతో విచారణకు వస్తా

## పోలీసులకు బండి భగీరథ్ లేఖ

**హైదరాబాద్,మే 13 (నేషనలిస్ట్ వాయిస్)**

పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాలతో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మే 15వ తేదీన జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది.

# ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

## - ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మరణించినట్లు వెల్లడి

## - ప్రతీక్ మృతికి అఖిలేశ్, సిఎం యోగి సంతాపం

లక్నో,మే13 (నేషనలిస్ట్ వాయిస్)



సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెందారు. బుధవారం ఉదయం 6:15 గంటల సమయంలో ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రతీక్ యాదవ్ మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాథమిక పరిశీలనలో ఆయన శరీరంపై ఎటువంటి గాయాల గుర్తులు కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించడానికి కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైద్యుల బృందం మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించనుంది. ప్రతీక్ యాదవ్.. మూలాయం సింగ్ యాదవ్ రెండో భార్య కుమారుడు, బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ భర్త. రాజకీయ కుటుంబంలో జన్మించినప్పటికీ, ప్రతీక్ యాదవ్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్, ఫిట్‌నెస్ రంగాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అకాల మరణం ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రతీక్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. దీనికి చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో యాదవ్ కుటుంబం కీలకంగా ఉన్నప్పటికీ.. ఆయన మాత్రం దూరంగా ఉండేవారు. 2011లో ప్రతీక్–అపర్ణ వివాహం జరిగింది. అయితే ఇటీవల వీరిమధ్య విభేదాలు తలెత్తాయి. అపర్ణ వల్ల తమ కుటుంబసభ్యుల మధ్య అనుబంధాలు దెబ్బతిన్నాయంటూ భార్యపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యక్తిగత స్వార్థంతో తమ కుటుంబాన్ని ఆమె ధ్వంసం చేశారంటూ జనవరిలో ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశమైంది. ఈ బంధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అనుకుంటున్నట్లు, విడాకులు తీసుకుంటానని పేర్కొన్నారు. 2017లో లఖ్‌నవూ కంటోన్మెంట్ స్థానం నుంచి సమాజ్‌వాదీ తరఫున ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అపర్ణ ఓడిపోయారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున ప్రచారం చేసిన ఆమె.. ప్రస్తుతం ఆ రాష్ట్ర మహిళా కమిషన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. తాజాగా ప్రతీక్‌ను చేర్పించిన ఆసుపత్రి వద్ద అపర్ణ కనిపించలేదు. ప్రతీక్ యాదవ్ ఈ రోజు మన మధ్య లేరు. చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ వహించేవాడు. స్వయంకృషితోనే జీవితంలో ఎదగాలని కోరుకునేవాడు. రెండు నెలల క్రితం కలిసినప్పుడు ఆరోగ్యం, వ్యాపార విస్తరణ గురించి మాట్లాడుకున్నాం అంటూ అఖిలేశ్ యాదవ్ విచారం వ్యక్తంచేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భాజపా, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ప్రతీక్ మృతికి సంతాపం తెలియజేశారు.

# భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయ్ వాహనాలు

## ఇంధన పొదుపుకోసం రెండు కార్లతో మోడీ పయనం

## ఢిల్లీవీధుల్లో కనిపించిన దృశ్యాలు

న్యూఢిల్లీ,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

ప్రధాని మోదీ చెప్పినట్లుగానే తన భద్రతా కాన్వాయ్ కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన భద్రతా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ఇంధనం పొదుపుకోసం తన కాన్వాయ్ లో 50 శాతం వాహనాలను తగ్గించాలని ఆదేశించిన కొద్దిగంటల్లో అమలు చేసారు. కేవలం రెండు కార్ల కాన్వాయ్ తో ప్రయాణం చేస్తున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్‌లో కేవలం రెండు వాహనాలు మాత్రమే కనిపించడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ వీధుల్లో ప్రధాని మోదీ కాన్వాయ్ దృష్యాలు కనిపించాయి. వీటికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ఏడాది పాటు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా.. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ప్రధాని మోదీ ఆదేశించారు. ప్రధానికి భద్రతగా ఉండే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ లోని కాన్వాయ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యను పెంచాలని ప్రధాన మంత్రి సూచించారు. ఇందు కోసం కొత్త వాహనాలను కొనొద్దని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, ఎంపీ సీఎం మోహన్ యాదవ్‌లతో సహా ఇతర మంత్రులు కూడా తమ అధికారిక కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించాలని, జాతీయ వనరులను పరిరక్షించాలని ప్రధాని ఇటీవల పిలుపునిచ్చిన క్రమంలో బాధ్యతాయుతమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, పరిపాలనాపరమైన పొదుపు చర్యలు చేపట్టడం వంటి విస్తృత ప్రయత్నాలలో భాగంగా ఈ చర్యను పరిగణిస్తున్నారు.

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

## -పశువుల అక్రమ రవాణాపై నిఘా

## -రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు

## -ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం

## అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,మే13(నేషనలిస్ట్ వాయిస్)

ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణేళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్–1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్–1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ–1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం

## ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రైతుల ఖాతాల్లోకి రూ. 4,520 కోట్లు

## - 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

## - పౌరసరఫరాల శాఖ అధికారుల వెల్లడి

హైదరాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

2025–26 రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు పౌరసరఫరాల శాఖ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోంది. ఇప్పటి వరకు విజయవంతంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధర కింద రూ. 4,520 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. ల్గ÷తులు సన్న మరియు దొడ్డు రకాల ధాన్యాన్ని భారీగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా, మిగిలిన 21 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ÷–రస్తుతం ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, భారీగా వస్తున్న ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఈ విస్తృతమైన క్షేత్రస్థాయి వ్యవస్థలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4,350 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 3,563 కేంద్రాలు, మరియు ఇతర అనుబంధ సంస్థల ద్వారా 662 కేంద్రాలు నడుపబడుతున్నాయి. కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగడానికి మరియు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పూర్తిగా సంరక్షించడానికి, పౌరసరఫరాల శాఖ ముందస్తుగానే ఈ కేంద్రాల వద్ద 18.6 కోట్ల గన్నీ బ్యాగ్‌లను మరియు తగిన సంఖ్యలో టార్పాలిన్లను సిద్ధంగా ఉంచింది. క్షేత్రస్థాయిలో నిల్వల సమస్య తలెత్తకుండా మరియు కొనుగోలు కేంద్రాలు ప్రతిరోజూ కొత్త ధాన్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండేలా, పౌరసరఫరాల శాఖ వేగవంతమైన రవాణా కార్యకలాపాలను అమలు చేస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా నేరుగా కేంద్రాల నుండి మిల్లులకు తరలించడానికి లారీలు, ట్రాక్టర్లు, డీసీఎంలతో కూడిన సుమారు 11,500 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచింది. అంతేకాకుండా, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలను దగ్గరుండి పర్యవేక్షించడానికి, పారదర్శకతను నిర్ధారించడానికి కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద కూడా ప్రత్యేక అధికారులను వ్యూహాత్మకంగా నియమించింది. హమాలీల కొరతను అధిగమించడానికి, భారీగా వస్తున్న ధాన్యాన్ని సజావుగా నిర్వహించడానికి మరియు రైతుల ప్రయోజనాలను కాపాడుతూ కొనుగోళ్లను వేగవంతం చేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములలో ధాన్యం నిర్వహణ ఛార్జీలను అధికారికంగా క్వింటాల్‌కు రూ. 17/– కి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధానాలతో రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తోంది. ల్గ÷తులు తమకు ఏవైనా సందేహాలు, సమస్యలు ఉన్నా లేదా సహాయం కావాలన్నా పౌరసరఫరాల శాఖకు చెందిన టోల్–ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1967 ను సంప్రదించాలని తెలిపింది.

# ఫోక్సో కేసును కులానికి ఆపాదించే యత్నం

## ఇది కుల సమస్య కాదని గుర్తించాలన్న గంగుల

హైదరాబాద్,మే13 (నేషనలిస్ట్ వాయిస్)

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ విషయంలో బీఆర్ఎస్ భాధితురాలి పక్షాన ఉందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నేతల ఒత్తిడితోనే కేంద్ర మంత్రి కొడుకుపై కేసు నమోదు చేశారన్నారు. బండి సంజయ్ కొడుకు పోక్సో కేసును కులానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కుల సమస్య కాదు. లా అండ్ ఆర్డర్ సమస్య. నిన్న కరీంనగర్ లో బెదిరింపు ధోరణిలో మాట్లాడిన బండి సంజయ్ ఎవరి అంతు చూస్తావ్..? బాధితురాలిని అంతం చేస్తావా, లేకపోతే ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళను అంతం చేస్తావా..? అని గంగుల ప్రశ్నించారు. చట్టానికి, పోలీసులకు బండి సంజయ్ కుమారుడు సహకరించాలన్నారు. కాగా బండి సాయి భగీరథ్‌పై ఇప్పటికే పోక్సో కేసు నమోదుచేసిన పోలీసులు.. అతడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తాజాగా కొన్ని సెక్షన్లను అదనంగా చేర్చారు. పోక్సో చట్టం సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జత చేశారని తెలిసిందే. ఇంతకుముందు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో చట్టం, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారి రితిరాజ్‌కు అప్పగించిన నేపథ్యంలో వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.

# రామకృష్ణ ఘోష్ స్థానంలో మెక్‌నీల్ నోరోన్హా!

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఒక కీలకమైన మార్పు చేసింది. జట్టులో వరుసగా ఆటగాళ్లు గాయాల బారిన పడుతుండటంతో మేనేజ్‌మెంట్ ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలోనే గాయపడిన యువ పేసర్ రామకృష్ణ ఘోష్ స్థానంలో కర్ణాటకకు చెందిన పవర్‌ఫుల్ ఆల్ రౌండర్ మెక్‌నీల్ హాడ్లీ నోరోన్హాను జట్టులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. లీగ్ స్టేజ్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండగా, ప్లే ఆఫ్ రేసులో నిలవడానికి ఈ మార్పు ఎంతో కీలకం కానుంది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన రామకృష్ణ ఘోష్, తన తొలి మ్యాచ్‌లోనే అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌తో ఆకట్టుకున్నాడు. అయితే, బౌలింగ్ చేస్తున్న సమయంలో పాదం మడతపడటంతో అతడి కుడి పాదం ఫ్రాక్చర్ అయ్యింది. దీంతో ఈ సీజన్ మొత్తానికి అతడు దూరం కావలసి వచ్చింది. గెట్ వెల్ సూన్ రాంబో అంటూ సిఎస్కే తన సోషల్ మీడియాలో అతడికి వీడ్కోలు పలికింది. 24 ఏళ్ల మెక్‌నీల్ నోరోన్హా కర్ణాటక క్రికెట్‌లో మంచి పేరు సంపాదించుకున్నాడు. ముఖ్యంగా 2025 మహారాజా ట్రోఫీలో మంగళూరు డ్రాగన్స్ తరఫున ఆడి 253 పరుగులు చేయడంతో పాటు 10 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతడు కేవలం బ్యాటర్ మాత్రమే కాదు, మంచి ఆఫ్ స్పిన్నర్ కూడా. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ కర్ణాటక తరఫున ఆడిన అనుభవం అతడికి ఉంది. సిఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ.. బీసీసీఐ అనుమతి కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్ చెన్నైకి అస్సలు కలిసి రావడం లేదు. ఇప్పటికే కీలక బౌలర్ ఖలీల్ అహ్మద్, యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయాల వల్ల జట్టుకు దూరమయ్యారు. ఇక స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోనీ కూడా సీజన్ ఆరంభం నుంచి పిక్క కండరాల గాయంతో బాధపడుతున్నారు. నాథన్ ఎల్లిస్, స్పెన్సర్ జాన్సన్ వంటి విదేశీ ప్లేయర్లు కూడా పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ జట్టు ఎంపికలో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై సూపర్ కింగ్స్ క్లిష్ట పరిస్థితిలో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌లు గెలవడం జట్టుకు అత్యంత అవసరం. ఇలాంటి సమయంలో మెక్‌నీల్ నోరోన్హా వంటి ఆల్ రౌండర్ జట్టులోకి రావడం బలాన్ని ఇస్తుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతడి హిట్టింగ్ సామర్థ్యం డెత్ ఓవర్లలో జట్టుకు ఉపయోగపడే అవకాశం ఉంది. కొత్త ప్లేయర్ తన అదృష్టాన్ని ఎలా పరీక్షించుకుంటాడో చూడాలి.



# సన్ రైజర్స్ బ్యాటింగ్ వైఫల్యం



ఐపీఎల్ 2026 సీజన్ లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయం పాలైంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 82 పరుగులతో ఓడిపోయింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 61, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. కేవలం 14.5 ఓవర్లలో 86 పరుగులకు ఆలౌటయ్యారు. పాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ (19) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో కగిసో రబాడ, జేసన్ హోల్డర్ కు తలో మూడు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఎనిమిదో విజయంతో గుజరాత్ టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. ఇక బుధవారం జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. స్లో వికెట్ పై ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్ వేసిన మహ్మద్ సిరాజ్ వణికించాడు. అతని బౌలింగ్ లో ఆడేందుకు తంటాలు పడిన ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఆఖరికి నాలుగో బంతికి డకౌటయ్యాడు. ఆ తర్వాత ఆ ఓవర్ ను మెయిడిన్ చేసిన సిరాజ్.. శుభారంభం అందించాడు. అయితే రెండో ఓవర్ వేసిన రబాడ, సన్ కు పెద్ద షాకిచ్చాడు. సూపర్ ఫామ్ లో ఉన్న అభిషేక్ శర్మ (6)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. నిజానికి కాస్త రూమ్ తీసుకుని ఆడదామని అభిషేక్ ట్రై చేయగా, అతడిని ఫాలో చేస్తూ, వేసిన బంతి, అభిషేక్ బ్యాట్ ను తాకి, నేరుగా వికెట్లను గిరాటేసింది. ఆ తర్వాత వరుస ఓవర్లలో ఇషాన్ కిషన్ (11), స్మరణ్ రవిచంద్రన్ (9) ను ఔట్ చేసి పెద్ద షాకిచ్చాడు. దీంతో ఇక్కడే ఫలితం దాదాపుగా తేలిపోయింది. ఇక పవర్ ప్లేలో కేవలం 34 పరుగులే చేసిన సన్.. టార్గెట్ ఛేదిస్తున్నట్లు ఎప్పుడూ అనిపించలేదు. క్రీజులో డేంజరస్ గా గడిపి, కొన్ని బౌండరీలు కొట్టిన సలీల్ ఆరోరా (16)ను తన తొలి ఓవర్లోనే ప్రసిధ్ కృష్ణ ఔట్ చేశాడు. ఇక తర్వాతి ఓవర్లోనే ఆదుకుంటాడనుకున్న హెన్రిచ్ క్లాసెన్ (14)ను హోల్డర్ పెవిలియన్ కు పంపడంతో సన్ కథ దాదాపుగా ముగిసి పోయింది. బ్యాటింగ్ ఆర్డర్లో చాలా వెనుకగా వచ్చిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి (2) కూడా విఫలమయ్యాడు. ఆఖర్లో కమిన్స్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదడంతో స్కోరు ఆ మాత్రమైన వచ్చింది. తను వెనుదిరిగాక ఆరెంజ్ ఆర్మీ పరాజయం ఖాయమైపోయింది. 3 వికెట్లు తీసిన రబాడకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక 16 పాయింట్లు సాధించిన గుజరాత్ దాదాపుగా ప్లే ఆఫ్ బెర్త్ దక్కించుకున్నట్లేనని తెలుస్తోంది.



# ప్యాట్ కమిన్స్ పై బీసీసీఐ వేటు..

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర ఓటమి చవిచూసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో జట్టు ప్రదర్శనపై విమర్శలు వస్తుండగానే, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌పై బీసీసీఐ భారీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా కమిన్స్ ఈ శిక్షకు గురయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. స్లో ఓవర్ రేట్ తప్పిదానికి పాల్పడినందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు రూ. 12 లక్షల జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం జరిమానాతో సరిపెట్టారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ఒక కెప్టెన్ పదే పదే ఈ తప్పిదాన్ని పునరావృతం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. జరిమానా మొత్తం రూ. 25 లక్షలు దాటితే కెప్టెన్‌కు ఒక డీమెరిట్ పాయింట్ ఇస్తారు. అయితే 2025 సీజన్ నుంచి వచ్చిన మార్పుల ప్రకారం.. ఓవర్ రేట్ తప్పిదాల వల్ల నేరుగా నిషేధం విధించరు. ఒకవేళ ఒక సీజన్‌లో 5 డీమెరిట్ పాయింట్లు వస్తేనే సదరు కెప్టెన్ లేదా ఆటగాడిపై ఒక మ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కమిన్స్ కేవలం ఒకసారే ఈ తప్పిదం చేశారు కాబట్టి ఆయన ఆడేందుకు ఎలాంటి అడ్డంకులు లేవు. కావ్య మారన్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. గుజరాత్ చేతిలో 82 పరుగుల తేడాతో ఓడిపోవడం జట్టు నెట్ రన్ రేట్‌పై ప్రభావం చూపింది. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న సన్‌రైజర్స్‌కు ఇప్పుడు కెప్టెన్‌పై జరిమానా పడటం మానసికంగా కొంత ఇబ్బంది కలిగించే విషయమే. ఇదే సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ ఇప్పటికే రెండుసార్లు జరిమానా కట్టి రూ. 36 లక్షలు చెల్లించడం గమనార్హం. రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకున్న ప్యాట్ కమిన్స్, తదుపరి మ్యాచ్‌లలో జట్టును సమయానికి ఓవర్లు వేయించేలా నడిపించాల్సి ఉంటుంది. రాబోయే మ్యాచ్‌లలో మళ్ళీ ఈ పొరపాటు జరిగితే జరిమానా పెరగడమే కాకుండా డీమెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఓటమితో డీలా పడ్డ కావ్య మారన్ సేన, ఈ నిబంధనల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వింత షాట్‌తో అదరగొట్టిన వాషింగ్టన్ సుందర్

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ దూసుకుపోతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 82 పరుగుల భారీ తేడాతో ఓడించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం వాషింగ్టన్ సుందర్ కొట్టిన ఆ అద్భుతమైన సిక్సర్. ఏకంగా గ్రౌండ్‌పై కూర్చుని మరీ కొట్టిన ఆ షాట్‌ను చూసి స్టేడియం మొత్తం ఒక్కసారిగా హోరెత్తిపోయింది. గుజరాత్ ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఈ వింత దృశ్యం చోటుచేసుకుంది. ఇషాన్ మలింగ వేసిన లో-ఫుల్ టాస్ బంతిని వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా డీల్ చేశాడు. దాదాపు నేలపై కూర్చుని, ఆ బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా ఫ్లాట్ సిక్సర్‌గా మలిచాడు. ఈ షాట్ చూసిన గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లంతా డగౌట్‌లో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. క్రికెట్ చరిత్రలోనే ఇది ఒక అత్యంత అరుదైన, క్రియేటివ్ షాట్ అని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. టాస్ గెలిచిన గుజరాత్ మొదట బ్యాటింగ్ చేపట్టింది. పిచ్ బ్యాటింగ్‌కు అంత సులభంగా లేకపోయినా, సాయి సుదర్శన్ (61) ఎంతో పరిణతితో ఆడాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ కేవలం 33 బంతుల్లోనే 50 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి వీరోచిత పోరాటంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. వికెట్ కష్టంగా ఉంది, అందుకే చివరి వరకు క్రీజులో ఉండాలని ప్లాన్ చేశామని మ్యాచ్ అనంతరం సుందర్ చెప్పుకొచ్చాడు. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరంభం నుంచే తడబడింది. గుజరాత్ బౌలర్లు కగిసో రబాడ (3/28), జేసన్ హోల్డర్ (3/20) నిప్పులు చెరిగే బంతులతో హైదరాబాద్ బ్యాటర్లను వణికించారు. పవర్‌ప్లే ముగిసేసరికే హైదరాబాద్ 60 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత కోలుకోలేకపోయిన ఆరెంజ్ ఆర్మీ కేవలం 14.5 ఓవర్లలో 86 పరుగులకే కుప్పకూలింది. ఈ గెలుపుతో గుజరాత్ టైటాన్స్ ఈ సీజన్‌లో వరుసగా ఐదో విజయాన్ని నమోదు చేసింది. టీమ్ వర్క్, పక్కా ప్లానింగ్ తో గుజరాత్ ఇప్పుడు ఐపీఎల్ 2026లో అత్యంత బలమైన జట్టుగా కనిపిస్తోంది. రబాడ, సిరాజ్ వంటి వరల్డ్ క్లాస్ బౌలర్లు నెట్స్‌లో ఎదుర్కోవడం వల్లే తమ బ్యాటింగ్ మెరుగుపడిందని సుందర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. హైదరాబాద్‌ను చిత్తు చేసిన గుజరాత్, ఇప్పుడు టైటిల్ రేసులో అందరికంటే ముందు వరుసలో నిలిచింది.



# అర్ధరాత్రి 1:30 కు హార్దిక్ ప్రాక్టీస్

ఈ ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్ ఏ మాత్రం కలిసిరాలేదు. వరుస మ్యాచ్ లల్లో ఓటమి పాలైన ఈ మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్.. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి అవుట్ అయింది. దానికి తోడు కెప్టెన్ హార్దిక్ పాండ్యా వివాదాల్లో చిక్కుకున్నాడు. నడుం నొప్పి, జట్టు యాజమాన్యంతో విభేదాలు, కెప్టెన్సీ విషయంలో విమర్శలు.. ఇలా ముప్పేట దాడిని ఎదుర్కొంటోన్నాడు. నడుం నొప్పితో ఐపీఎల్ లో మిగిలిన మ్యాచ్ లకు దూరం అవొచ్చనే వార్తలకు తాజాగా చెక్ పెట్టాడు హార్దిక్ పాండ్యా. తన తాజా వీడియోతో వాటన్నింటికీ ఫుల్ స్టాప్ పెట్టాడు. ధర్మశాల వేదికగా గురువారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు ముందు.. తాను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోన్నాడు. ముంబైలో అర్ధరాత్రి 1:30 గంటలకు నెట్ సెషన్స్ లో కనిపించాడు హార్దిక్. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. తనదైన శైలిలో భారీ షాట్లు ఆడాడు. ముంబై ఇండియన్స్ ఆడిన చివరి రెండు మ్యాచ్‌లకు హార్దిక్ పాండ్యా నడుము నొప్పి కారణంగా దూరమయ్యాడు. అతని గైర్హాజర్ కావడం పుకార్లకు తెరతీసింది. జట్టులో విభేదాలు తలెత్తాయని, అతని పేలవమైన కెప్టెన్సీ పట్ల మేనేజ్మెంట్ కూడా ఆగ్రహంతో ఉందనే ఊహాగానాలు చెలరేగాయి. తాజా వీడియోతో ఈ విమర్శలకు తెరదించాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1:30 గంటల సమయంలో ముంబైలోని రిలయన్స్ కార్పొరేట్ పార్క్‌లో హార్దిక్ తీవ్రంగా సాధన చేస్తూ కనిపించారు. ఈ గ్రౌండ్ రిలయన్స్ కార్పొరేట్ పార్క్ కు చెందినది కావడం వల్ల జట్టు యాజమాన్యంతో కూడా విభేదాలు లేవనే విషయాన్ని చెప్పకనే చెప్పినట్టయింది. ఈ వీడియోలో అతను కఠోరమైన శిక్షణలో పాల్గొనడం, బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ తన నైపుణ్యాలను సానబెట్టుకోవడం చూడొచ్చు. అన్ని పుకార్లకు అడ్డుకట్ట వేశాడు అనే క్యాప్షన్‌తో ఈ వీడియో పోస్ట్ అయింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ నిరాశజనకంగా ఆడుతోంది. ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి కూడా నిష్క్రమించింది. 11 మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. హార్దిక్ సారథ్యంలో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరడం గత మూడేళ్లలో ఇది రెండోసారి. హార్దిక్ గైర్హాజరీలో సూర్యకుమార్ యాదవ్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. గురువారం జరిగే మ్యాచ్‌కు హార్దిక్ అందుబాటుపై అనుమానాలు నెలకొనడంతో, సూర్యకుమార్ యాదవ్ మరోసారి జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.





# వైభవ్ సూర్యవంశీకి ఏబీ డివిలియర్స్ ఛాలెంజ్!

భారత క్రికెట్లో ప్రస్తుతం సెన్సేషన్‌గా మారిన 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసినప్పటి నుంచి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాల మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అద్భుతమైన హిట్టింగ్ సామర్థ్యం ఉన్న వైభవ్ ప్రతిభను మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్ వంటి మాజీలు కొనియాడారు. త్వరలోనే వైభవ్ భారత సీనియర్ జట్టులోకి వస్తాడని అంతా భావిస్తున్నారు. అయితే ఆర్సీబీ లెజెండ్ ఏబీ డివిలియర్స్ మాత్రం వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తుపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. స్టువర్ట్ బ్రాడ్, జోస్ బట్లర్ నిర్వహించిన 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' పాడ్‌కాస్ట్‌లో ఏబీ డివిలియర్స్ మాట్లాడుతూ.. వైభవ్ సూర్యవంశీ కెరీర్ సుదీర్ఘంగా సాగాలంటే అతను కేవలం టీ20లకు మాత్రమే పరిమితం కాకూడదని సూచించారు. "వైభవ్‌లో అద్భుతమైన ప్రతిభ ఉంది, కానీ అతను ఎక్కువ కాలం రాణించగలడా? అనే దానిపై నాకు అనుమానం ఉంది" అని ఏబీ డివిలియర్స్ స్పష్టం చేశాడు.

# విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు
# అవాస్తవ ప్రచారాలు ఆపాలని పోస్ట్

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్– మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.





# బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్ .. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.



## శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ





టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్–అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం.






## కన్నడసీమలో తీవ్ర విషాదం
## గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి

కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు.దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు–టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ
## దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు

ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656